భారతదేశం-కెనడా మొట్టమొదటి మైగ్రేషన్ మరియు మొబిలిటీ సంభాషణ

భారతదేశం మరియు కెనడా ఈ రోజు న్యూఢిల్లీలో భారతదేశం-కెనడా మైగ్రేషన్ మరియు మొబిలిటీ డైలాగ్ ప్రారంభ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సమావేశానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (సిపివి & ఓఐఎ) శ్రీ ప్రియా రంగనాథన్ మరియు కెనడా ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ (ఐఆర్‌సిసి) విభాగం డిప్యూటీ మంత్రి శ్రీ టెడ్ గల్లివాన్ సహ-అధ్యక్షత వహించారు. ఈ రెండు ప్రతినిధి బృందాలలో ఉభయ ప్రభుత్వాలకు చెందిన సంబంధిత మంత్రిత్వ శాఖలు మరియు ఏజెన్సీల అధికారులు ఉన్నారు.

2. భారతదేశం, కెనడాల మధ్య ప్రజలే అత్యంత బలమైన వారధి అనే తమ ఉమ్మడి విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, ఇరుపక్షాలు చర్చల విధివిధానాలపై సంతకాలు చేశాయి. భారతదేశ యువత నైపుణ్యాలు, కెనడా కార్మిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి ఇరు దేశాల మధ్య సక్రమమైన వలస విధానం ఇప్పుడు చాలా అవసరంగా మారింది. ఈ సంభాషణ వార్షికంగా నిర్వహించబడుతుంది, మైగ్రేషన్ మరియు మొబిలిటీ పై జాయింట్ వర్కింగ్ గ్రూప్ ద్వారా మద్దతు ఇవ్వబడుతుంది.

3. విద్యార్థులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, నిపుణులు మరియు వ్యాపార సందర్శకుల రవాణా అలాగే వలస నిర్వహణపై సహకారం పై చర్చలు దృష్టి సారించాయి.

4. పరస్పర సౌకర్యవంతమైన తేదీలలో కెనడాలో తదుపరి సంభాషణ సమావేశాన్ని నిర్వహించడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

న్యూఢిల్లీ

26 అక్టోబర్, 2026